

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER


**Voice of the leader**

ఓటమి ఖాయమని తెలిసే జగన్ మాటల్లో తేడా వచ్చింది. హ్యాపీగా దిగిపోతా అని ఇప్పుడు జగన్ అంటున్నారు. రాష్ట్రానికి పట్టిన శని పోయేందుకు ఇంకా 74 రోజులే ఉంది. వైసీపీ పరిపాలనలో నష్టపోని వ్యవస్థ ఒక్కటీ లేదు. అనంతపురం జిల్లాకు నీరు ఇస్తే బంగారం పండిస్తారని నమ్మా. అనంతపురం జిల్లాలోని ప్రతి ఎకరానికి నీళ్లు ఇవ్వాలనేది నా లక్ష్యం. రూ.4,500 కోట్లు ఖర్చు పెట్టి హంద్రీనీవా పనులు చేశాం. హంద్రీనీవా కాలవల విస్తరణ పనులు పూర్తి చేశాం. - నారా చంద్రబాబునాయుడు

చంద్రబాబు రా.. కదలిరా సభలు నేడు నెల్లూరు రూరల్, పత్తికొండలో 11

భీమిలి సభలో జగన్ ప్రసంగంపై నిప్పులు చెరిగిన కళావెంకట్రావు 9

నోట్లతో ఓట్ల వరదను అడ్డుకోలేరు: ప్రత్తిపాటి పుల్లారావు 9

## వచ్చేది కురుక్షేత్రం..

# మన విజయం తథ్యం !



- జగన్‌ని ఓడించేందుకు జనం సిద్ధం
- రాష్ట్రానికి వైసీపీ అవసరమా?
- వైసీపీకి అభ్యర్థులు దొరకటం లేదు
- వైనాట్ పులివెందుల
- చేసిన అప్పులు ఎవరు కడతారు.. జగన్‌రెడ్డా, సాక్షి యాజమాన్యమా? భారతి సిమెంటా?
- పాపాల పెద్దిరెడ్డి దోచిందంతా కక్కిస్తాం 2

పీలేరు సభలో చంద్రగర్జన

14 కౌంట్‌డౌన్ కామెంట్రీ



రాష్ట్రంలోని 175 సీట్లూ వైసీపీ గెలుస్తుంది. మరో 25 ఏళ్లపాటు జైత్రయాత్ర కొనసాగిస్తుంది. అధికారంలో ఉండి నేను చేసిన మంచిని నమ్ముకునే ఎన్నికలకు వెళ్తున్నా: జగన్



ఎమ్మెల్యే ఏలూరిపై రెవెన్యూ అధికారుల కక్షపూరిత చర్యలు

- రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి అచ్చెన్నాయుడు ఫిర్యాదు

యువగళం విజయోత్సవం

సత్తెనపల్లి నుంచి టీడీపీలోకి భారీగా చేరికలు 7



ఎన్నికలకు ముందే ఖాళీ అవుతున్న మంగళగిరి వైసీపీ

- యువనేత లోకేష్ సమక్షంలో టీడీపీలో భారీగా చేరికలు 6

టీడీపీ జైత్రయాత్రకు.. ఇదే తొలి అడుగు..!

- "యువగళం" పాదయాత్రకు పునాది
- పెద్దఎత్తున విజయోత్సవ సభల నిర్వహణ 8



ఓటమి భయంతో వైసీపీ కుట్రలు 10

- పోలీసులకు వర్ల రామయ్య ఫిర్యాదు

సమయం ఇవ్వకుండా, వివరణ కోరకుండా.. చర్యలకు ఉపక్రమించడం రాజ్యాంగ విరుద్ధం: రామచంద్రయ్య 11



విజ్ఞానాన్ని పది మందికి పంచాలి

- ఎన్టీఆర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వార్షికోత్సవంలో టీ మంత్రి సీతక్క 10

ఏం సెప్తివి ఏం సెప్తివి
డైలాగులు జలగన్నా..
జనం చెవిలో పూలు లేవ
వినునా.. సమరాంగణాన!!

సిద్ధమంటు తొడగొడితివి
నీ అంతవాడు లేడంటూ..
కల్పితాలు కలబోస్తివి
కేటుగాడు నేనంటూ!!

మార్క్ మార్క్ అంటూనే
డార్క్ దాటు లేలనోయ్
మద్యం, విద్యుత్ చాలద
హామీలు.. డొల్లలోయ్

బాబు కూర్చె పథకాలను
బడుగు జనం కోసం!
రాష్ట్రాన్నే మింగేస్తివి
ప్రభువు 'సాక్షి' నిజం నిజం!!

-మహాదేవ

## జగన్ రెడ్డీ.. నిన్ను దించటానికి

# మేము సిద్ధం



- రాష్ట్రమంతటా తెలుగుదేశం, జనసేన గాలి
- ఓటమి అర్థమై సంతోషంగా దిగిపోతానంటున్నాడు
- రాష్ట్రానికి పట్టిన శని మరో 74 రోజుల్లో పోతుంది
- పోయేటప్పుడు ఇచ్చే డీఎస్సీ నోటిఫికేషన్‌తో ఎవరిని మోసం చేయడానికి?
- ప్రభుత్వం ఎన్ని కష్టాలు పెట్టినా కార్యకర్తలు టీడీపీ జెండా వదల్లేదు
- ఉరవకొండ రా.. కదలి రా సభలో చంద్రబాబు ఉద్ఘాటన

4,5



## వచ్చేది కురుక్షేత్రం..

# మన విజయం తథ్యం!

- ◆ జగన్‌ని ఓడించేందుకు జనం సిద్ధం
- ◆ రాష్ట్రానికి వైసీపీ అవసరమా?
- ◆ వైసీపీకి అభ్యర్థులు దొరకటం లేదు
- ◆ వైనాట్ పులివెందుల
- ◆ వైసీపీ పాలనలో పేదల బ్రతుకులు ఛిద్రం
- ◆ నాడు అదే బడ్జెట్, నేడు అదే బడ్జెట్ అన్నావ్.. పన్నులు ఎందుకు వేశావ్, అప్పులు ఎందుకు చేశావ్
- ◆ చేసిన అప్పులు ఎవరు కడతారు..జగన్‌రెడ్డా, సాక్షి యాజమాన్యమా? భారతి సిమెంటా?
- ◆ పాపాల పెద్దిరెడ్డి దోచిందంతా కక్కిస్తాం



**పీలేరు సభలో చంద్రగర్జన**

పీలేరు: వచ్చేది కురుక్షేత్ర యుద్ధమని, అందులో గెలుపు మనదేనని టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఉద్ఘాటించారు. వైసీపీ పని అయిపోయిందన్నారు.

నాడు ఉన్న బడ్జెట్ కన్నా ప్రస్తుతం రాష్ట్ర బడ్జెట్ ఎక్కువే ఉంది.. కానీ టీడీపీ హయాంలో లేని పన్నులు ఇప్పుడు ఎందుకు వచ్చాయని సీఎం జగన్ రెడ్డిని చంద్రబాబు ప్రశ్నించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా పీలేరులో శనివారం నిర్వహించిన రా..కదలిరా బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడుతూ... ఐదేళ్లపాటు దోచుకున్న సొమ్ముతో 'సిద్ధం' అంటూ జగన్ రెడ్డి ప్రచార సభలు నిర్వహిస్తున్నారు... వైసీపీని ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఉద్ఘాటించారు. పీలేరు సభలో జనసునామీని చూస్తూ ఒకటే అడుగుతున్నా... వై నాట్ పులివెందుల! వైసీపీకి కౌంట్‌డౌన్ ఎప్పుడో మొదలయిపోయింది. ఆ పార్టీకి ఎన్నికల్లో పోటీ చేయడానికి అభ్యర్థులు కూడా దొరకటం లేదు. రేపు జరగబోయే కురుక్షేత్ర ధర్మ యుద్ధంలో టీడీపీ, జనసేనదే గెలుపు. జగన్ రెడ్డిని ఇంటికి పంపేందుకు రైతులు, యువత, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారు. మన ప్రతి కార్యక్రమంలో యువత బాగా పాల్గొంటున్నారు. ఇది శుభపరిణామం. ఎన్నికలయ్యాక వైసీపీ జెండా పీకేయటం ఖాయం. రాష్ట్రాన్ని నాశనం చేసిన వైసీపీ ప్రజలకు అవసరమా? యుద్ధం ప్రారంభమైంది, దీనికి మేం సిద్ధం.. మీరు సిద్ధమా? గత ఎన్నికల్లో జగన్ ముద్దులకు మురిసిపోయి ఓట్లేసిన జనాలకు తరువాత పిడిగుద్దులే మిగిలాయని చంద్రబాబు అన్నారు.

**రాయలసీమ ద్రోహి జగన్ రెడ్డి**

ఈ ప్రాంతంలో జగన్ చేసిన అభివృద్ధి ఏంటి? ఒక్క ప్రాజెక్టు కట్టాడా, ఒక్క పరిశ్రమ తెచ్చాడా? నేనూ రాయలసీమ బిడ్డనే. నాలో ప్రవహించేది రాయలసీమ రక్తమే. రాయలసీమకి న్యాయం చేసింది, చేయబోయేది టీడీపీనే. గత టీడీపీ 5 ఏళ్ల పాలనలో రాయలసీమలో ఇరిగేషన్ ప్రాజెక్టుల కోసం ఏకంగా రూ. 12,500 కోట్లు ఖర్చు చేశాం. ఈ 5 ఏళ్లలో జగన్ రెడ్డి ఎంత ఖర్చు చేశారో చెప్పగలరా? పీలేరు, పుంగనూరుకి నీళ్లొచ్చాయా? రాయలసీమ ద్రోహి జగన్ రెడ్డి. తెలుగు గంగ, హంద్రీనీవా, గాలేరు నగరి అన్ని ప్రాజెక్టులు టీడీపీ హయాంలో ప్రారంభమైనవే. వాటిని పూర్తి చేసే బాధ్యత టీడీపీదే. పట్టిసీమ ద్వారా గోదావరి నీళ్లు కృష్ణాడెల్టాకి ఇచ్చి, తద్వారా కృష్ణాజలాల్లో ఆదా అయిన 120 టీఎంసీలు శ్రీశైలం ద్వారా రాయలసీమకు ఇచ్చిన ఘనత టీడీపీదే. టీడీపీ ప్రభుత్వం ఉండి ఉంటే గోదావరి నీళ్లు బనకచర్లకు తీసుకొచ్చే వాళ్లం. ప్రతి సంవత్సరం 2 వేల టీంఎసీల గోదావరి జలాలు సముద్రంలో కలుస్తున్నాయి. తవ్విన కాలువలు పూర్తి చేసి ఆ నీటిని తెస్తే రాయలసీమ రతనాల సీమగా మారుతుంది. రాయలసీమను పండ్ల తోటలకు కేంద్రం గా చేయాలని ఎంతో కృషి చేశా. వైసీపీ దుర్మార్గులు అంతా నాశనం చేశారు. నాడు 90 శాతం సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్ ఇచ్చాం. వైసీపీ పాలనలో టమోటా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. అధికారంలోకి వచ్చాక కోల్డ్ స్టోరేజ్ లు ఏర్పాటు చేస్తాం. టమోటా రైతులను ఆదుకుంటాం. గిట్టుబాటు ధర ఇప్పించి రైతును రాజుగా చేస్తాం. రాయలసీమనే హార్టీకల్చర్ హబ్‌గా మారుస్తాం. ఉమ్మడి కడప జిల్లాలో అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయి 40 మంది చనిపోయారు. 450 ఇండ్లు కొట్టుకుపోయాయి. ఇప్పటి వరకు ఆ డ్యాంని పునర్నిర్మించలేదు. బాధితులకు న్యాయం చేయలేదు. అధికారంలో లేకపోయినా బాధితులకు సాయంగా టీడీపీ ముందుకొచ్చింది. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా బాధిత కుటుంబానికి రూ. 1 లక్ష చొప్పున ఇచ్చాం. ప్రాజెక్టు గేట్లకు గ్రీజు కూడా వేయలేని సీఎం 3 రాజధానులు కడతాడా అని చంద్రబాబు ఎద్దేవా చేశారు.

**రూ. 10 ఇచ్చి రూ. 100 లాగేయటం జలగన్న పాలసీ**

జగన్ రెడ్డి ఏం చదువుకున్నాడో తెలియదు.. అబద్ధాలు చెప్పటంలో మాత్రం పీహెచ్‌డీ చేశాడు. రూ. 10 ఇచ్చి రూ. 100 దోచుకుంటున్నాడు. అదే జలగన్న పాలసీ. బటన్ నొక్కుడులో ఎంత దోచాడో జగన్ రెడ్డి సమాధానం చెప్పాలి. మద్య నిషేధంపై మాట తప్పి, మద్యం రేట్లు పెంచి నాసిరకం మద్యంతో పేదల రక్తం తాగుతున్నాడు. మద్యం షాపుల్లో డిజిటల్ పేమెంట్స్ ఎందుకు లేవు? మద్యంపై నెలకు రూ. 6 వేల చొప్పున ఏడాదికి రూ. 72 వేల రూపాయలు ఒక్కో వ్యక్తి నుంచి జగన్ దోచేస్తున్నాడు. జగన్ అమ్మిస్తున్న నాసిరకం మద్యంతో 30 వేల మంది ప్రాణాలు కోల్పోయారు. నిత్యావసరాల ధరలన్నీ పెరిగి పేదల బతుకులు ఛిద్రమయ్యాయి. ధరలు తగ్గించే బాధ్యత మాది. టీడీపీ హయాంలో ఉచితంగా ఇచ్చిన ఇసుక నేడు బంగారమైంది. ఎక్కడ చూసినా ఇసుక దొంగలు రెచ్చిపోతున్నారు. టీడీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు లేని పన్నులు, అప్పులు ఇప్పుడు ఎందుకు వచ్చాయో ప్రజలు ఆలోచించాలి. కరెంట్ చార్జీలు 5 రెట్లు పెంచారు. నాటి కంటే నేడు బడ్జెట్ పెరిగింది, కేంద్రం నిధులు పెరిగాయి, కానీ బాదుడే బాదుడు. నాడు పన్నుల మోత, అప్పుల బాధ లేదు. 100 కి పైగా సంక్షేమ పథకాలు అందించాం. నేడు అవన్నీ ఏమయ్యాయి? జగన్ విధ్వంసకర, అసమర్థ పాలనతో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగింది. రాష్ట్రం అప్పులు విపరీతంగా పెరిగాయి. పెరిగిన అప్పులు జగన్ కడతాడా, సాక్షి యాజమాన్యం కడుతుందా? భారతి సిమెంట్ కడుతుందా? ప్రజలే కట్టాలి. రాష్ట్రాన్ని కాపాడే బాధ్యత యువత తీసుకోవాలని చంద్రబాబు అన్నారు.

**సైకో పాలనలో నష్టపోని వర్గం లేదు**

వైసీపీ నేతలు వైనాట్ కుప్పం, 175 కి 175 సీట్లని డాంబికాలకు పోయారు. నేడు పీలేరు సాక్షిగా చెబుతున్నా వైనాట్ పులివెందుల. ఈ సారి అక్కడ కూడా గెలుస్తాం. జగన్ 68 మంది ఇన్‌ఛార్జులను మార్చారు, మీ ఊర్లో చెత్త వేరే ఊర్లో వేస్తే బంగారమవుతుందా? ప్రజలు కులం, మతం, ప్రాంతం చూసి ఓట్లేస్తే న్యాయం జరుగుతుందా? పాలించే వ్యక్తి మానసికంగా సరిగా లేకపోతే ప్రజలు ఎన్ని ఇబ్బందులకు గురవుతారో 5 ఏళ్లుగా చూస్తున్నాం. సైకో పాలనలో నష్టపోని, ఇబ్బందులకు గురి కాని వ్యక్తి ఎవరైనా ఉన్నారా? ఈ ప్రభుత్వంలో ఏ ఒక్క బీసీకైనా న్యాయం జరిగిందా? ఒక్కరికైనా లోన్లు వచ్చాయా? టీడీపీకి కంచుకోట వెనుకబడిన వర్గాలు. అందుకే జయహో బీసీ కార్యక్రమం పెట్టాం. మత సామరస్యాన్ని కాపాడిన పార్టీ టీడీపీ. షాదీ తోఫా, రంజాన్ తోఫా, ఇమామ్‌లు, మౌజన్లకు గౌరవ వేతనం, విదేశీ విద్యను అందించాం. కాని నేడు అలాంటి ఒక్క కార్యక్రమం లేదు. టీడీపీ అధికారంలోకి వస్తే మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్‌ను తెస్తాం. అన్ని మతాలు, కులాలకు న్యాయం చేస్తాం. సుపరిపాలన అందించటం తెలిసిన పార్టీ టీడీపీ. ఎన్టీఆర్ ఆశించిన అభివృద్ధిని ముందుకు తీసుకుపోతాం. ఇప్పటికే టీడీపీ, జనసేన పార్టీలు భవిష్యత్ గ్యారెంటీ పథకాలతో ముందుకు వచ్చాయి. ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ.1500, భవిష్యత్ లో తల్లికి వందనం కింద ఇంట్లో ఎంత మంది బడికి వెళ్లే పిల్లలుంటే చదువు కోసం అందరికీ ఏడాదికి రూ.15 వేలు ఇస్తాం. ఏడాదికి 3 గ్యాస్ సిలెండర్లు ఉచితంగా ఇస్తాం. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం. జాబు రావాలంటే బాబు రావాలి. సంవత్సరానికి 4 లక్షల చొప్పున 5 ఏళ్లల్లో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం. ఉద్యోగం వచ్చే వరకు నెలకు రూ. 3 వేల భృతి ఇస్తాం. నేను ఐటీ ఉద్యోగాలిస్తే జగన్ వాలెంటీర్ ఉద్యోగాలు ఇచ్చారు. జాబ్ క్యాలెండర్, డీఎస్సీ ఇస్తాం. జగన్ రూ.10 ఇచ్చి రూ.100 దోచుకుంటున్నారు. కానీ మేం అలాకాదు.. ప్రజల ఆదాయాన్ని రెట్టింపు చేస్తాం. సంపద సృష్టి ద్వారా పేదరికాన్ని నిర్మూలిస్తాం. రానున్న 74 రోజులు యువత సైకిల్ ఎక్కి టీడీపీ, జనసేన జెండాలు పట్టుకొని ఇంటింటికి వెళ్లి, సైకో జగన్‌ను గద్దె దించేలా ప్రజలను చైతన్యం చేయాలని చంద్రబాబు చెప్పారు.

**వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేల దోపిడీకి అడ్డూ, అదుపు లేదు**

వైసీపీలో ఒక్కరైనా విలువల గల మంత్రి ఉన్నారా? టూరిజం మంత్రిని చూస్తే వాళ్ల కార్యకర్తల దగ్గరే నామినేటెడ్ పదవుల కోసం డబ్బులు తీసుకున్నారు. పాపాల పెద్దిరెడ్డి అన్నం తినడం లేదు, ఆయనకు టిఫిన్ గా ఇసుక, లంచ్ గా మైన్స్, డిన్నర్ గా ఇరిగేషన్ ప్రాజెక్టులు కావాలి. బకాసురుడిని మించిపోయాడు పెద్దిరెడ్డి. పుంగనూరులో ఈ సారి పెద్దిరెడ్డి గెలవడు. ఇలాంటి దుర్మార్గులు రాజకీయాలకు అనవసరం. పుంగనూరులో టీడీపీ జెండా ఎగురుతుంది. నా దయాదాక్షిణ్యాల వలన పెద్దిరెడ్డి గెలిచారు. కాని ఇప్పుడు ఆయన ఎలా గెలుస్తారో చూస్తాను. వైసీపీ పాలనలో ప్రాజెక్టులపై నిర్లక్ష్యం, పెద్దిరెడ్డి దోపిడీని బయటపెడితే అంగళ్లులో మన మీద దాడి చేసి 600 మందిని జైల్లో పెట్టారు. అనుమతులు లేకుండా ఆవులపల్లి రిజర్వాయర్ కట్టి రూ. 600 కోట్లు అడ్వాన్స్ తీసుకున్నారు, పెద్దిరెడ్డి పాపాలకు ఎన్జీటీ రూ. 100 కోట్లు జరిమానా వేసింది. శివశక్తి డైరీతో పాడి రైతుల్ని దోచుకుంటున్నారు. పాపాల పెద్దిరెడ్డి రూ. 35 వేల కోట్ల ప్రజాధనాన్ని దోపిడి చేశారు. దోచిన డబ్బంతా కక్కిస్తాం. పెద్దిరెడ్డి ఆయన కొడుకు, తమ్ముడు బందిపోట్ల మాదిరి తయారయ్యారు. తంబళపల్లెలో ఎక్కడ స్థలం కనపడితే దాన్ని కబ్జా చేస్తున్నారు. ప్రభుత్వ భూముల్ని అన్యాక్రాంతం చేస్తున్నారు. పోలీసులు లేకుండా పెద్దిరెడ్డి ఇంట్లో నుంచి బయటకు రాలేడు. కాని రేపు అధికారం ఉండదు.. అప్పుడు పెద్దిరెడ్డిని చట్టప్రకారం శిక్షిస్తాం. పులివెందుల్లో కూడా మీ సైకో గెలవడని జగన్ కు చెప్పు పెద్దిరెడ్డి. ఇక పీలేరు ఎమ్మెల్యే పీలేరును పీల్చి పిప్పి చేస్తున్నాడు. పీలేరు, కలిగిరి, గుర్రంకొండ మైనింగ్ లో ఈయనే భాగస్వామి. రూ. 400 కోట్ల విలువైన భూముల్ని, రూ. 500 కోట్ల విలువైన ఇసుకను దోచుకున్నారు. మదనపల్లి, రాజంపేట ఎమ్మెల్యేలను మార్చారు. కానీ పాపాల పెద్దిరెడ్డిని ఎందుకు మార్చలేదు? రైల్వే కోడూరు ఎమ్మెల్యే బెరైటీస్ అంతా ఊడ్చేశారు. ఎర్రచందనం స్మగ్లింగ్ చేశారు. మంగపేట ముగ్గుగనులు, ఎర్రచందనం దోచుకుంటున్నారు. రాయచోటి ఎమ్మెల్యే భూములు దోచుకుంటున్నాడు. ఇలాంటి వాళ్లు మనకు అవసరమా? వచ్చే ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులందరినీ చిత్తు చిత్తుగా ఓడించాలని చంద్రబాబు పిలుపు ఇచ్చారు.

**టీడీపీ అధికారంలోకి వచ్చాక..**

పీలేరు, పుంగనూరు, మదనపల్లె, తంబళపల్లి నియోజకవర్గాలతో జిల్లా ఏర్పాటు చేస్తాం. హంద్రీ-నీవా కాలువ పనులు పూర్తి చేసి చెరువులకు నీళ్లిస్తాం. ఏపీఐఐసీ ద్వారా సేకరించిన 2500 ఎకరాల్లో పరిశ్రమలు తెస్తాం. మదనపల్లె, తిరుపతి రోడ్డును పూర్తి చేస్తాం. టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తాం. రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేస్తామని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు.

**పీలేరులో జనసునామీ!**

ఎటు చూసినా జనమే జనం. అన్నమయ్య జిల్లా పీలేరులో శనివారం టీడీపీ అధినేత చంద్రబాబు రా.. కదలి రా సభ జనసునామీని తలపించింది. రా.. కదలిరా సభ సూపర్ హిట్ అయింది. చంద్రబాబు పిలుపుతో జనం పోటెత్తారు. ఈ సభకు లక్షల సంఖ్యలో జనం తరలి వచ్చారు. పీలేరు సభా ప్రాంగణం జనసంద్రం అయింది. రోడ్లన్నీ జనంతో ట్రాఫిక్ జామ్ అయింది. చంద్రబాబుపై అభిమానానికి సాక్షీభూతంగా ఈ సభ నిలిచింది. టీడీపీ-జనసేన శ్రేణులను పోలీసులు నియంత్రించలేకపోయారు. చంద్రబాబు ప్రసంగం ప్రారంభించిన వెంటనే.. బారికేడ్లు తోసుకుంటూ పూర్తిగా స్టేజ్ వద్దకు జనం దూసుకువచ్చారు. చంద్రబాబు సీఎం.. సీఎం అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. ప్రజల నుంచి వస్తున్న స్పందన చూసి అపార రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబు కూడా ఆశ్చర్యపోయారంటే అతిశయోక్తి కాదు. జనాల్ని సముదాయించేందుకు దాదాపు 15 నిమిషాలపాటు చంద్రబాబు ప్రసంగాన్ని ఆపాల్సి వచ్చింది. టీడీపీ-జనసేన కూటమిని అధికారంలోకి తీసుకురావాలన్న బలమైన ఆకాంక్ష సభకు హాజరైనవారిలో కనిపించింది. సభ ఆసాంతం జనం అదే ఉత్సాహంతో ఉన్నారు. చంద్రబాబు ప్రసంగానికి అనూహ్య స్పందన వచ్చింది. ఈ కసిని వైసీపీపై చూపించాలంటూ జనాన్ని చంద్రబాబు ఉత్సాహపర్చారు. టీడీపీ-జనసేన జెండాల రెపరెపల మధ్య పీలేరు సభ దిగ్విజయంగా ముగిసింది.

కాగా వేదిక ముందు డీ జోన్లోకి జనం దూసుకురావటంతో ఎన్ఎస్‌జీ కమెండోలు అప్రమత్తమయ్యారు. చంద్రబాబు చుట్టూ చేరిపోయారు. వేదిక చుట్టుపక్కల మొత్తం జనంతో నిండిపోవడంతో చంద్రబాబు భద్రతా సిబ్బంది పూర్తిగా అప్రమత్తమైంది. పోలీసులు మాత్రం ప్రేక్షక పాత్ర పోషించారు. నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి చెప్పినా జనం వెనక్కు వెళ్ళలేదు. తొక్కిసలాట జరిగే అవకాశం ఉందని, జాగ్రత్తగా ఉండండి అంటూ చంద్రబాబు కూడా పలుమార్లు హెచ్చరించారు.

చైతన్యరథం

# పీలేరులో జనసునామీ

























## జగన్ రెడ్డీ.. నిన్ను దించటానికి

# మేము సిద్ధం

### ఉరవకొండ రా.. కదలి రా సభలో చంద్రబాబు ఉద్ఘాటన

- రాష్ట్రమంతటా తెలుగుదేశం, జనసేన గాలి
- ఓటమి అర్థమై సంతోషంగా దిగిపోతానంటున్నాడు
- రాష్ట్రానికి పట్టిన శని మరో 74 రోజుల్లో పోతుంది
- పోయేటప్పుడు ఇచ్చే నోటిఫికేషన్‌తో ఎవరిని మోసం చేయడానికి?
- ప్రభుత్వం ఎన్ని కష్టాలు పెట్టినా కార్యకర్తలు టీడీపీ జెండా వదల్లేదు
- నా కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వారిని వదలను



ఉరవకొండ: ప్రజలను చైతన్య పరిచి రాష్ట్రాన్ని ఎలా కాపాడుకోవచ్చో తెలియజేప్పేందుకే ఉరవకొండకు వచ్చాను.. మీ ఉత్సాహం చూస్తుంటే "మేమంతా మీ వెనుకే ఉన్నాం. మీరు ముందు నడవండి, మేము మీ వెనుకే నడుస్తాం" అని మీరు చెబుతున్నట్లుగా నాకు అర్థమవుతోంది.. ఇంతమంది జనాన్ని చూస్తుంటే ఇదంతా నా పూర్వజన్మ సుకృతమని భావిస్తున్నాను.. ఈ జనాన్ని చూస్తే జగన్‌కు నిద్ర కూడా పట్టదని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అన్నారు. అనంతపురం జిల్లా ఉరవకొండలో శనివారం సాయంత్రం నిర్వహించిన రా.. కదలిరా సభలో చంద్రబాబు మాట్లాడుతూ ప్రజల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తోందన్నారు. రాష్ట్రమంతటా తెలుగుదేశం, జనసేన గాలి వీస్తోంది. ఎప్పుడైతే జనసేన-తెలుగుదేశం పార్టీలు పొత్తు పెట్టుకున్నాయో అప్పుడే వైసీపీ పతనం ప్రారంభమయింది. ఓటమి ఖాయమని తెలిసే జగన్ మాటల్లో మార్పు వచ్చింది. సంతోషంగా దిగిపోతానంటూ ఈ మధ్యనే జగన్ తన ఓటమిని అంగీకరించాడు. జగన్ కు తాను ఓడిపోతున్నట్లు అర్థమైపోయింది. ఆయన ఓడిపోతున్నాడని సర్వేలు సైతం వచ్చాయి. ఇటీవల జగన్ ఇదే ప్రాంతంలో సభ పెట్టాడు. ఆ సభకు, ఈ సభకు చాలా వ్యత్యాసం ఉంది. ఇప్పుడు వచ్చిన జనం స్వచ్ఛందంగా వచ్చిన ప్రజలే. జగన్ సభలకు వచ్చిన జనం స్వచ్ఛందంగా వచ్చిన వారుకాదు. జనంలోని చైతన్యాన్ని బట్టి ఈ విషయం స్పష్టమౌతోంది. మీ ఉత్సాహాన్ని జగన్ చూశాడంటే ఆయనకు నిద్ర పట్టదు. జగన్ కు 74 రోజులు నిద్ర కరువయ్యేది ఖాయం. ఎక్కడ చూసినా జగన్ ను జనం ఛీ కొడుతున్నారు. "నువ్వు మాకు వద్దు" అంటున్నారు. జగనే ఆ పరిస్థితి కొని తెచ్చుకున్నాడు. ఈ ఎన్నికల్లో ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 14కి 14 నియోజకవర్గాలు గెలిచి చరిత్ర సృష్టించబోతున్నాం. ప్రభుత్వం ఎన్ని కష్టాలు పెట్టినా కార్యకర్తలు టీడీపీ జెండా వదల్లేదు. అందరికీ రుణపడి ఉంటాం. నా కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వారిని వదలను. జగన్ కు ఉన్న గర్వమంతా ప్రస్తుతం పూర్తిగా తగ్గిపోయింది. 2021లో ఎవరూ కూడా నా వెంట్రుక పీకలేడన్నాడు. అప్పుడు మనిషిలో అహంభావం పూర్తిగా ఉండేది. 2022లో ప్లీజ్ నన్ను నమ్మండని బ్రతిమిలాడుకున్నాడు. 2023లో మిమ్మల్నే నమ్ముకున్నానని అన్నాడు. 2024లో నేను హ్యాపీగా దిగిపోతా అంటున్నాడు. ఖేల్ ఖతమ్ అని జగనే ధృవీకరించుకున్నాడు. జగన్ రెడ్డీ.. నువ్వు సిద్ధమైతే నిన్ను దించటానికి మేము సిద్ధమని చంద్రబాబు అన్నారు.

#### డ్రిప్ ఇరిగేషన్‌ను నాశనం చేశాడు

25 ఏళ్లకు ముందు మీ భూముల విలువ ఎంత? నేను వచ్చాక ఎంత అయ్యాయో ఒకసారి ఆలోచించుకోవాలి. ఈ ప్రాంతంలోని రైతుల బిడ్డలు సాఫ్ట్ వేర్ ఇంజనీర్లుగా మారారు. వ్యవసాయ రంగాన్ని ఆధునిక పద్ధతుల్లోకి మార్చాలనుకున్నాను. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు డ్రిప్ ఇరిగేషన్ ఇచ్చాం. జగన్ వచ్చి దానికి అడ్డు తగిలాడు. నేను ఊహించినట్లు జరిగివుంటే డ్రిప్ ఇరిగేషన్ ఎంతో అభివృద్ధి జరిగి ఉండేది. అది పూర్తయివుంటే అనంతపురం జిల్లాలో ప్రతి రైతు బాగుపడేవాడు. అవసరమైన పరికరాలు పంపిణీ చేశాం. జగన్ వచ్చి వాటన్నింటినీ నాశనం చేశాడు. ఈ ముఖ్యమంత్రికి బుద్ధి లేదు, రైతులకు ఇచ్చిన సామగ్రిని వాడకుండా వదిలేయటం వల్ల రూ. 30 కోట్లు వృథా అయ్యాయి. నేను తపించేది నా కోసం కాదు రైతుల కోసం. ఒకప్పుడు దేశానికి కూరగాయలు సరఫరా చేసిన ఏకైక జిల్లా అనంతపురం జిల్లా. వైసీపీ నాయకుల మాయ మాటలు నమ్మొద్దు. జగన్‌కు ఆలుగడ్డకు, ఉల్లిగడ్డకు తేడా తెలియదు. అందుకే పంటల బీమా పథకాన్ని తీసేశాడు. మళ్లీ బీమా పథకం తెచ్చే బాధ్యత టీడీపీ-జనసేనలదని చంద్రబాబు హామీ ఇచ్చారు.

#### వైసీపీని నమ్మి నిండా మునిగారు

ఎక్కడ పోయినా జనం ఉత్సాహం, అభిమానం చూపిస్తున్నారు. వైసీపీని భూస్థాపితం చేయాలి. డీఎస్సీ లేదు, జాబ్ క్యాలెండర్ లేదు, ఒక్క ఉద్యోగం లేదు. పోయేటప్పుడు ఇచ్చే నోటిఫికేషన్‌తో ఎవరిని మోసం చేయడానికి? ఇంకా ఎవరిని మోసం చేస్తారు?. మేం అధికారంలో ఉన్నప్పుడు ఐటీ ఉద్యోగాలు, టీచర్ ఉద్యోగాలిచ్చాం. నాసి రకం మద్యంతో మంది ప్రాణాలు తీస్తున్నాడు. టీడీపీకి, వైసీపీకి ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గ్రహించాలి. మేం విద్యకు ప్రాధాన్యత ఇచ్చాం. సెంట్రల్ యూనివర్శిటీలు తెచ్చాం. అనంతపురంలో కియా మోటార్ పరిశ్రమ పెట్టి 12 లక్షల కార్లు ఉత్పత్తి చేశాం. ఇక్కడ తయారైన కార్లు ప్రపంచ వ్యాప్తంగా తిరుగుతున్నాయి. మేం రాష్ట్రానికి అనేక పరిశ్రమలు తెచ్చాం. వాటిని జగన్ రెడ్డి తరిమేశాడు. అమర్ రాజాను తరిమేశారు. యువతకు జాబులు లేకుండా చేశాడు. జాబు రావాలంటే బాబు రావాలి. బాబు రావాలంటే సైకిలెక్కండి. టీడీపీ-జనసేన జెండా పట్టండి. మీ జీవితాల్లో వెలుగు తెస్తాం. మీ భవిష్యత్తుకు భరోసా ఇస్తాను. మీరు సిద్ధమా? మీరు సిద్ధమైతే నేను సిద్ధం. మీరు పది అడుగులు ముందుకు వేయండి, మీ కోసం నేను వంద అడుగులు ముందుకు వేస్తా. ఇంకో 25 సంవత్సరాలు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలన్నదే నా ఆలోచన. అందుకోసం ఏమి చేయాలో ఆలోచిస్తున్నాను. తెలుగు జాతి నెం.1 జాతిగా ఉండాలి. అదే నా జీవిత లక్ష్యం. దాన్ని సాధించేందుకు యువత సిద్ధమా? ఒకప్పుడు రోడ్లు ఉండేవి కాదు, మేం వచ్చాక రోడ్లు వచ్చాయి. రాష్ట్రంలో సెల్ ఫోన్ కంపెనీలు వచ్చాయంటే దానికి కారణం నేనే. దేశంలో ప్రత్యేకంగా తెలుగుజాతిలో పేదరికం లేకుండా చూడడమే నా లక్ష్యం. తలరాతలు మారాలి. వైసీపీ నేతలు కమీషన్ల కోసం తప్పుడు పనులు చేశారు. యువతకు హామీ ఇస్తున్నా. 4 లక్షల 25వేల ఉద్యోగాలిస్తాం. అనేక కంపెనీలు, పరిశ్రమలు మరలా తీసుకువస్తాం. యువత పనిచేసుకునేందుకు వర్క్ ఫ్రం హోం కు శ్రీకారం చుడతాం. ఉద్యోగాలే మీ తలుపు కొట్టేలా చేస్తాను. అమ్మా, నాన్న పైన ఆధార పడాల్సిన అవసరం లేదు. మీ కుటుంబ పెద్దగా ఉంటా. అనంతపురంలో కరెంటు కొరత ఉండేది. కానీ సోలార్, విండ్ ఎనర్జీ ద్వారా కరెంటు కొరత లేకుండా చేశాను. భవిష్యత్తులో కరెంటు చార్జీలు తగ్గిస్తాము గాని పెంచము. వైసీపీని నమ్మి ఓటేశారు. నిండా మునిగారని చంద్రబాబు అన్నారు.

#### ఎవర్నీ వదిలి పెట్టను

దొంగ ఓట్లు నమోదు చేసిన అధికారిని, వైసీపీ నాయకులను ఎవర్నీ వదిలి పెట్టను. నల్ల చట్టం(ఏపీ ల్యాండ్ టైట్లింగ్) అనే కొత్త చట్టాన్ని తీసుకు వచ్చాడు. అది భూ రక్షణ చట్టం కాదు భూ భక్షణ చట్టం. అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ చట్టాన్ని రద్దు చేసి మిమ్మల్ని విముక్తి చేసే బాధ్యత నాది. ఈ ముఖ్యమంత్రి మరలా వస్తే మీ ఆస్తులు మీవి కాకుండా పోతాయి. భూమి మీదైతే పట్టాపై జగన్ రెడ్డి బొమ్మ వేసుకున్నాడు. మీ అమ్మ బంధువా? లేదా మీ దాయాదనా జగన్ రెడ్డి తన ఫొటో వేసుకున్నాడు? ఇంట్లో, పొలంలో, చివరికి మరుగుదొడ్లల్లో.. ఎక్కడ చూసినా జగన్ రెడ్డి ఫొటోనే అని చంద్రబాబు ఎద్దేవా చేశారు.

#### ఆడబిడ్డలకు రక్షణగా మేముంటాం

మనం మాట్లాడితే ప్రాణాలు ఉండవు, ఆడబిడ్డలకు రక్షణ ఉండదు. తన కోరిక తీర్చలేదని ఓ కిరాతకుడు, దుర్మార్గుడు నడి బజారులో ఆడబిడ్డను కొడితే పోలీసులు కూడా వెళ్ళలేదంటే సిగ్గు లేదా అని అడుగుతున్నా. మీ ఇంట్లో ఆడబిడ్డకు ఇలా జరిగితే మీరు ఊరుకుంటారా? అంబోతుల్లారా జాగ్రత్తగా ఉండండి. అంబోతులను నడిరోడ్డులో బట్టలిప్పి ఊరేగించి రోజులు దగ్గర పడ్డాయి. ఆడబిడ్డలకు రక్షణగా మేముంటామని చంద్రబాబు భరోసా ఇచ్చారు.

#### ఏది జరిగినా కారణం నేనే అంటున్నారు

జగన్ రెడ్డి బతుకే ఫేక్ బ్రతుకు. నారాసుర రక్తచరిత్ర అని చెప్పాడు. లేని తిరుమల వెంకటేశ్వరుని పింక్ డైమెండ్ మా ఇంట్లో ఉందన్నాడు. నేను కోర్టుకు వెళ్తే కేసును విత్ డ్రా చేసుకుంటానన్నాడు. వెనక్కి తగ్గకుండా నేను ఇంప్లీడ్ అయ్యాను. కోడి కత్తి డ్రామా ఆడాడు. ఇప్పుడేమో వైఎస్ కుటుంబాన్ని నేను చీలుస్తున్నానని అంటున్నాడు. భార్య, భర్త కాపురం చేయకపోతే దానికి కూడా మిగతా 5లో



# జగన్ రెడ్డీ.. నిన్ను దించటానికి మేము సిద్ధం



4వ పేజీ తరువాయి..

చేయకపోతే దానికి కూడా కారణం నేనే అని అంటున్నావు. సిగ్గు లేదు మీకు? ఎక్కడ ఏం జరిగినా నన్ను తీసుకువస్తున్నారంటే నేనంటే ఎంత భయమో అర్థమవుతుంది. వైసీపీ నాయకులు నేనంటే భయమేసి డైపర్ వేసుకొని తిరగాల్సిన పరిస్థితికి వచ్చారు. వైసీపీ పని అయిపోయింది. నీ సీటు వద్దు.. ఏం వద్దని వైసీపీ నాయకులే పారిపోతున్నారు. ప్రజల్లారా.. మీరందరూ కన్నెర్ర చేస్తే వైసీపీ నుంచి పోటీ చేయటానికి అభ్యర్థులే ఉండరని చంద్రబాబు అన్నారు.

### నష్టపోయిన ప్రజలందరూ నా స్టార్ క్యాంపెయినర్లే

నాకు పేపర్ లేదు, టీవీ ఛానల్ లేదని నంగనాచి కబుర్లు చెప్తున్నాడు. అందరూ ఆయనికి వ్యతిరేకంగా ఒకవైపు చేరారని అబద్ధాలు చెప్తున్నాడు. జగన్, అతని చెల్లెలు కొట్టుకొని.. చెల్లి వెళ్లి కాంగ్రెస్‌లో చేరితో దానికి కూడా నేనే కారణమంటున్నాడు. నువ్వు చేసేది తప్పని జగన్ రెడ్డిని ఎవరైతే ప్రశ్నిస్తే వారిని నాకు స్టార్ క్యాంపెయినర్ అంటూ ముద్ర వేస్తున్నాడు. అవును ఈ రాష్ట్రంలో జగన్ వల్ల నష్టపోయిన ప్రతీ ఒక్కరు నా స్టార్ క్యాంపెయినర్లే. ఉద్యోగం రాని యువత నా స్టార్ క్యాంపెయినర్. నష్టపోయిన రైతు నా స్టార్ క్యాంపెయినర్. డ్వాక్రాలో ఉన్న ప్రతీ మహిళా నా స్టార్ క్యాంపెయినర్. నన్ను ఆదరించింది మీరు. మిమ్మల్ని గౌరవించింది నేను. అందరి జీవితాలతో ఆడుకున్న వ్యక్తి జగన్ రెడ్డి. ఈ రోజు జగన్ రెడ్డి నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవటానికి అందరూ స్టార్ క్యాంపెయినర్లు కావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

### దోపిడీలే ధ్యేయంగా ఎమ్మెల్యేలు

అక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి తన విశ్వరూపం చూపిస్తున్నాడు. ఎక్కడ లే అవుట్ వేసినా ఆయనకు కప్పం కట్టాల్సిందే. చివరకు సెక్యూరిటీ సిబ్బంది జీతాల్లో కూడా అయనకు వాటా ఇవ్వాల్సిందే. తప్పుడు ఎస్వోసీలు సృష్టించి ఆడబిడ్డల భూములను కొట్టేసిన విశ్వేశ్వర్ రెడ్డి కుమారుడిని ఇక్కడ ఇన్చార్జ్‌గా జగన్ రెడ్డి నియమించాడు. ఈ నియోజకవర్గానికి ఏదైనా అభివృద్ధి జరిగిందంటే అది ఎమ్మెల్యే కేశవ్ వల్లే. మంత్రి ఉషశ్రీ చరణ్ కరప్షన్ క్వీన్. రూ.30 కోట్లు విలువైన సుజలాన్ విండ్ పార్క్‌కు చెందిన భూములను ఆమె డ్రైవర్ పేరుతో రిజిస్ట్రేషన్ చేయించుకొని పెట్టుకుంది. పెన్నా నదిలో ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు. అక్రమ లేఅవుట్‌లు వేసి ఇష్టానుసారంగా అమ్ముకున్నారు. పేదవారికి ఇచ్చే ఇంటి జాగా కోసం 100 ఎకరాలను రూ.6 లక్ష చొప్పున కొని రూ.25 లక్షల చొప్పున ప్రభుత్వానికి అమ్ముకుంది. అందుకే కళ్యాణదుర్గం నుంచి పెనుగొండకు మార్చారు. ఈ ఊర్లో ఉన్న చెత్త ఏ ఊర్లోను బంగారమవ్వదు. చెత్తను డంప్ యార్డ్‌కు పంపిస్తాం. ప్రశాంతంగా ఉన్న తాడిపత్రిలో మరలా ఫ్యాక్షనిజాన్ని తీసుకు వచ్చారు. ఎమ్మెల్యే పెద్దారెడ్డి పోలీసులను అడ్డపెట్టుకొని ఎగిరెగిరి పెడతున్నాడు. వడ్డీతో సహా చెల్లిస్తాం. శింగనమల నియోజకవర్గాన్ని ముక్కలు ముక్కలు చేసిన ఎమ్మెల్యేకు సీటే లేకుండా పోయింది. రాయదుర్గం ఎమ్మెల్యే కాపు.. పాపం జగన్ రెడ్డికి కాపు కాశాడు. ఇప్పుడు టికెట్ లేదు పో అని జగన్ రెడ్డి అంటే తాడేపల్లి ప్యాలెస్‌కు సెల్యూట్ పెట్టి బాయ్ బాయ్ చెప్పాడు. గుంతకల్లులో స్టాక్ పాయింట్ పెట్టి ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి ఇసుక అమ్ముతున్నాడు. ఎవరు గాలి పీల్చినా కప్పం కట్టాలంటాడు. అనంతపురం ఎమ్మెల్యే రిటైర్మెంట్‌కి వచ్చేసి చిల్లర కొట్టుడు కొట్టుకుంటున్నాడు. ఇలాంటి ఎమ్మెల్యేలు, సీఎంలు, చెత్తలు మనకు వద్దని చంద్రబాబు అన్నారు.

### సామాజిక న్యాయానికి మారు పేరు టీడీపీ

అనంతపురానికి జీవనాడి లాంటి డ్రిప్ ఇరిగేషన్‌ను మరలా తీసుకువస్తా. బైరవానితిప్ప, గుంతకల్లులో పెండింగ్‌లో ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్, సెంట్రల్ యూనివర్సిటీలను పూర్తి చేస్తాం. గార్లదిన్నె, శింగనమలలో ముస్లింల కోసం షాదీఖానాలు పెడతాం. రద్దు చేసిన సబ్ ప్లాన్‌లు మరలా తీసుకు వచ్చి వెనుకబడ్డ వర్గాలకు అండగా ఉంటాం. వారిని ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా పైకి తీసుకు వచ్చి వారి రుణాన్ని తీర్చుకుంటాను. తెలుగుదేశాన్ని ఆశీర్వదించమని బీసీలను కోరుకుంటున్నాను. సామాజిక న్యాయానికి మారు పేరు తెలుగుదేశం పార్టీ. అందరికీ న్యాయం చేసింది తెలుగుదేశం పార్టీ. మాదిగలకు న్యాయం చేయబోయేది కూడా తెలుగుదేశం పార్టీ. మైనారిటీలకు న్యాయం చేస్తానని హామీ ఇస్తున్నా. గండికోట, నిట్టూరు, బుక్కాపురం లిఫ్ట్ ఇరిగేషన్‌ను పూర్తి చేస్తాం. చిత్రావతి నదిపై తాడిపత్రి-పులివెందుల బ్రిడ్జి నిర్మాణ పూర్తి చేస్తాం. ఉరవకొండలో ఉన్న చేనేత కార్మికులకు చేయూతనందిస్తామని











చంద్రబాబు హామీ ఇచ్చారు.

### అనంతపురానికి అండగా ఉంటా

నేను ఎక్కువగా ప్రాధాన్యతనిచ్చే జిల్లా అనంతపురం. నాకు గుండెకు దగ్గరగా ఉండే జిల్లా అనంతపురం. ఒకప్పుడు నీళ్లు లేక పంట రాకపోతే మొట్టమొదటి సారి వేరు శనగ పంటకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చాం. రైతాంగాన్ని ఆదుకున్నాం. కరువు ఏర్పడినప్పుడు రైతులు పశువులను మేపుకోవటానికి క్యాంపులు ఏర్పాటు చేశాం. అప్పటినుంచి అనంతపురానికి నీళ్లు తీసుకురావాలని నాలో పట్టుదల పెరిగింది. అందుకే హంద్రీ-నీవాను తీసుకువచ్చాం. ప్రతీ ఎకరాకు నీళ్లిచ్చి, పేదరికం లేకుండా చేసి, రైతు తన పొలంలో బంగారం పండించే వరకు మీకు అండగా నేను ఉంటా. దాన్ని చేసి చూపిస్తా. ఈసారి మీరిచ్చే ఫలితాలు జగన్‌కు దిమ్మతిరిగేలా ఉండాలి. వైసీపీ జెండా భూస్థాపితమై టీడీపీ జెండా ఎగురవేయాలని చంద్రబాబు అన్నారు.

### మళ్లీ స్వర్ణ యుగం వస్తుంది

మన భవిష్యత్తే మనందరి ధ్యేయం. తెలుగు జాతిని నెంబర్ వన్‌గా మార్చే బాధ్యత నాది. ఇక్కడ పుట్టి ఈ రోజు ఐటీ ఉద్యోగులుగా ఉండటానికి పునాదిని వేసింది నేను. హైదరాబాద్‌లో నాలెడ్జ్ ఎకానమీకి పునాది వేసింది నేను. మళ్ళీ ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రతీ వ్యక్తిని ఉన్నత స్థితికి తీసుకు వచ్చే బాధ్యత తెలుగుదేశం-జనసేన తీసుకుంటాయి. రాతియుగం పోయి స్వర్ణ యుగం వస్తుందని చంద్రబాబు అన్నారు.





# ఎన్నికలకు ముందే ఖాళీ అవుతున్న మంగళగిరి వైసీపీ

**- యువనేత లోకేష్ సమక్షంలో టీడీపీలో భారీగాచేరికలు**

**- అభివృద్ధి చేస్తారన్న నమ్మకంతోనే టీడీపీలో చేరుతున్నట్లు ప్రకటన**

**- మంగళగిరి లో వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించేందుకు సిద్ధం అంటున్న టీడీపీలో చేరిన నేతలు**

మంగళగిరి: మంగళగిరి నియోజకవర్గంలో అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందే చేతులెత్తేసే పరిస్థితులు కన్పిస్తున్నాయి. వైసీపీ పెద్దల ఒంటెద్దు పోకడలు, మంగళగిరి నియోజకవర్గానికి చేసిన అన్యాయంతో విసిగిపోయిన నేతలు... అదర్శ మంగళగిరికి అందరూ కలసిరావాలని యువనేత లోకేష్ ఇచ్చిన పిలుపునకు ఆకర్షితులై పెద్దఎత్తున టీడీపీలో చేరుతున్నారు. దీంతో వైసీపీ శిబిరంలో ఏరోజు ఎవరు ఉంటారో, ఎవరు వెళ్లిపోతారో తెలియని పరిస్థితులు నెలకొన్నాయి. దుగ్గిరాల మండలానికి చెందిన పలువురు వైసీపీ ముఖ్యనేతలు యువనేత లోకేష్ సమక్షంలో శనివారం టీడీపీలో చేరారు. వారికి లోకేష్ పసుపు కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. తాజాగా వైసీపీ సీనియర్ నేత, కాంగ్రెస్ మండలాధ్యక్షుడిగా 14ఏళ్లపాటు పనిచేసిన చిలువూరుకి చెందిన జడ్పీటీసీ యడ్ల వెంకట్రావు, చిలువూరు గ్రామ మాజీ సర్పంచ్, జిల్లా సర్పంచుల సంఘ మాజీ అధ్యక్షురాలు, మాజీ జడ్పీటీసీ యేళ్ల జయలక్ష్మి, పెదపాలెం సర్పంచ్, దుగ్గిరాల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ పాటిబండ్ల కృష్ణప్రసాద్, గత 18సంవత్సరాలుగా దుగ్గిరాల సొసైటీ చైర్మన్ గా కొనసాగుతున్న వైసీపీ నాయకుడు పాటిబండ్ల హరిప్రసాద్, పెనుమూలి సర్పంచ్ కొరిటాల పద్మావతి, మాజీసర్పంచ్, దుగ్గిరాల సొసైటీ చైర్మన్ కొరిటాల సురేష్, తుమ్మపూడికి చెందిన వైసీపీ ముఖ్యనాయకుడు వాసిరెడ్డి లీలాప్రసాద్.. యువనేత లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరారు. పేరుకలపూడి, శృంగారపురం, కేఆర్ కొండూరు, వీర్లపాలెం, గొడవర్రు, పెదకొండూరు, తుమ్మపూడి గ్రామాలకు చెందిన ముఖ్యనేతలు వారి అనుచరులతో కలిసి యువనేత లోకేష్ సమక్షంలో పసుపు కండువా కప్పుకున్నారు. పార్టీలో చేరిన ప్రముఖుల్లో చిలువూరుకు చెందిన, కాలవ శంకర్, కట్టా రాము, పాలపర్తి సాయి, ఎన్.దుర్గారావు, కురగంటి బుజ్జి, పెదపాలెంకు చెందిన మాజీ సర్పంచ్ బుల్లా శిఖామణి, నలకుదిటి పిచ్చయ్య, రాజగోపాలం, నిరంజన్, జముడిగాని భుజంగరావు, శ్రీరామ్మూర్తి, దాడిగ గోపి, పెనుమూలికి చెందిన ఎస్కె జానీ, రహంతుల్లా, చెలంచెర్ల సాంబశివరావు, తోకల బాలాజీ, ఏసం శ్రీనివాసరావు, ఎం దుర్గారావు, ఎస్కె ఖాదర్ బాషా, పోపూరి బాలస్వామి లు ఉన్నారు. తుమ్మపూడికి చెందిన బీ రామదాసు, పోపూడి బాలస్వామి, తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గం సమన్వయకర్త నందం అబద్దయ్య, ఇతర ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### యుద్ధం గెలుపు కోసం కాదు... భారీ మెజారిటీ కోసం

పార్టీలో చేరికల సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ మంగళగిరిలో ఓడిపోయి నేను అనేక అవమానాలు ఎదుర్కొన్నాను.. ఓటమి తరువాత నాలో కసి పెరిగింది.. నేను కంచుకోట లో నిలబడి కాలర్ ఎగరేసే రకం కాదు.. టీడీపీ జెండా ఎగరని చోట భారీ మెజారిటీ తో గెలవడమే నా లక్ష్యం అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నా ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసాను అని లోకేష్ అన్నారు. కొత్త, పాత అంతా కలిసి పనిచేయాలి అని పిలుపునిచ్చారు. సీనియర్లను గౌరవిస్తా.. పని చేసే వారిని ప్రోత్సహిస్తా.. మంగళగిరిలో గెలుపు కోసం కాదు.. మెజార్టీ కోసం పని చేయాలని లోకేష్ అన్నారు. మంగళగిరిలో నేను ఓడిపోయి అవమానాలు ఎదుర్కొన్నాను. ఉత్తరాంధ్ర వెళ్లి పోటీ చేయండి ఇంపాక్ట్ ఉంటుందని ఎంతో మంది చెప్పారు. కానీ నాకు మంగళగిరి ప్రజలతో అనుబంధం ఏర్పడింది. అందుకే ఇక్కడ నుండి పోటీ చేసి భారీ మెజారిటీ తో గెలవాలి అని పనిచేస్తున్నా. వచ్చే 72 రోజులు చాలా ముఖ్యం.. పట్టు విడవకుండా అంతా పని చేయాలి. భారీ మెజారిటీ తో గెలిస్తేనే మంగళగిరి ని ఒక మోడల్ నియోజకవర్గంగా అభివృద్ధి చెయ్యడానికి అవకాశం వస్తుందని లోకేష్ అన్నారు.



## లోకేష్ అభివృద్ధి చేస్తారన్న నమ్మకంతోనే...

వైసీపీ పాలనలో అభివృద్ధి కనుచూపు మేరలో కన్పించకపోవడం, యువనేత లోకేష్ తోనే మంగళగిరి నియోజకవర్గ సమగ్రాభివృద్ధి సాధ్యమని నమ్మి తాము తెలుగుదేశం పార్టీలో చేరినట్లు మాజీ జడ్పీటీసీ సభ్యురాలు యేళ్ల జయలక్ష్మి పేర్కొన్నారు. విజనరీ లీడర్ చంద్రబాబు, యువనేత లోకేష్ నేతృత్వంలో తాము రాజకీయ ప్రయాణాన్ని కొనసాగించాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. వైసీపీలో ఉండి ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నామని, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు ఉత్సవ విగ్రహాల్లా మిగిలిపోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తంచేశారు. అభివృద్ధి విషయంలో ప్రజలకు సమాధానం చెప్పలేక తాము తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు చెప్పారు. పెదపాలెం సర్పంచ్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ... గతంలో గుదిబండి వెంకటరెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, నాలుగున్నరేళ్లుగా ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేకపోయామన్నారు. దుగ్గిరాల మండలంలో 14 గ్రామాలకు ఒకే సొసైటీగా ఉన్న దుగ్గిరాల సొసైటీ చైర్మన్ పాటిబండ్ల హరిప్రసాద్ మాట్లాడుతూ... యువనేత లోకేష్ గత ఎన్నికల్లో మంగళగిరిలో ఓటమిపాలైనప్పటికీ ప్రజల మధ్యే ఉంటూ సొంత నిధులతో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని చెప్పారు. లోకేష్ ద్వారా నియోజకవర్గంలో అభివృద్ధితోపాటు పెద్దఎత్తున సంక్షేమం సాధ్యమవుతుందని తాము బలంగా నమ్ముతున్నట్లు హరిప్రసాద్ పేర్కొన్నారు.














చైతన్యరథం



# యువగళం విజయోత్సవం

అమరావతి: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ప్రారంభించి శనివారానికి సంవత్సరం పూర్తయిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ వ్యవస్థాపకుడు, దివంగత నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు కేక్ కట్ చేసి, నాయకులకు తినిపించారు. ఈ కార్యక్రమంలో టీడీ జనార్దన్, ఏవీ రమణ, హసన్ బాషా, తదితర పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





# ఎమ్మెల్యే ఏలూరిపై రెవెన్యూ అధికారుల కక్షపూరిత చర్యలు

- అధికార పార్టీ ఓట్ల అక్రమాలపై పోరాడుతున్నందుకు వేధింపులు
- రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి అచ్చెన్నాయుడు ఫిర్యాదు

అమరావతి: అధికార వైసీపీ పాల్పడుతున్న ఓట్ల అక్రమాలపై న్యాయపోరాటం చేస్తున్న బాపట్ల జిల్లా పర్చూరు టీడీపీ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుపై రాష్ట్ర రెవిన్యూ అధికారులు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారంటూ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఫిర్యాదు చేశారు.

మొత్తం ఓట్లలో దాదాపు 20 శాతం ప్రతిపక్షాల ఓట్లు తొలగించాలని అధికారపార్టీ పెద్దఎత్తున ఫామ్-7 దరఖాస్తులు, దొంగ ఓట్ల నమోదుకు ఫామ్-6 దరఖాస్తులు సమర్పించటంపై కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాలకు సాంబశివరావు ఫిర్యాదులు చేశారు. దీనిపై కోర్టుల్లో న్యాయపోరాటం కూడా చేస్తున్నారు. ఇది జీర్ణించుకోలేని అధికార పార్టీ నాయకులు కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారన్నారు. అధికారపార్టీ నాయకుల ఆదేశాలతో ఆంధ్రప్రదేశ్ స్టేట్ డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (ఏపీడీఆర్ఐ) అధికారులు పర్చూరు ఎమ్మెల్యేపై కక్షసాధింపులకు దిగారు. సాంబశివరావు వ్యాపారాలపై, ఆస్తులపై దాడులు మొదలు పెట్టి తప్పుడు కేసులు, తప్పుడు ప్రచారం చేస్తున్నారు. సాంబశివరావు కంపెనీలో పనిచేసిన ఉద్యోగి నోట్‌బుక్‌లో 2019 ఎన్నికల్లో సాంబశివరాలు నగదు పంపిణీ చేసినట్లుగా ఆధారాలు దొరికాయని డీఆర్ఐ అధికారులు చెబుతున్నారు. దీనిపై హిందూ పత్రిక ఒక కథనం కూడా ప్రచురించింది. సాంబశివరావు కంపెనీ సేల్స్ టాక్స్ చెల్లించలేదనే నెపంతో ఆయన కంపెనీపై అన్యాయంగా దాడులు చేశారు. ఈ దాడులు ఎమ్మెల్యే సాంబశివరావు ప్రతిష్టను దిగజార్చడమే. గతంలో ఇదే రెవెన్యూ అధికారులు సాంబశివరావు కంపెనీలో పనిచేసిన ఉద్యోగులపై ఒత్తిడి చేసి ఎమ్మెల్యే అక్రమ మార్గంలో నగదు సంపాదించినట్లు చెప్పాలన్నారు. దీనిపై కోర్టులో కేసు కూడా ఉంది. రెండు, మూడు నెలల్లో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే సమయంలో ఎమ్మెల్యేపై రెవెన్యూ అధికారుల దాడులు అధికార దుర్వినియోగమే. ప్రతిపక్షనాయకులపై దాడులు చేసేందుకు అధికారాన్ని దుర్వినియోగం చేయడం దుర్మార్గం. ఈ నేపథ్యంలో రెవెన్యూ అధికారులు చేస్తున్న అధికార దుర్వినియోగంపై సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలని అచ్చెన్నాయుడు కోరారు.

### సత్తెనపల్లి నుంచి

# టీడీపీలోకి భారీగా చేరికలు



అమరావతి: పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గం నుంచి పలువురు వైసీపీ నేతలు, మైనారిటీలు టీడీపీలో చేరారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడి సమక్షంలో, సత్తెనపల్లి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో వీరంతా పార్టీలో చేరారు. ప్రముఖ వైద్యులు శింగరాజు సాయికృష్ణ, ఉమ్మడి గుంటూరు జిల్లా వైసీపీ మైనారిటీ సెల్ మాజీ అధ్యక్షులు సయ్యద్ మహబూబ్, వైసీపీ యువజన విభాగం పల్నాడు జిల్లా కార్యదర్శి అంకాళ్ల రాంబాబు, వైసీపీ కౌన్సిలర్ గుజ్జర్లపూడి సతీశ్, మాజీ ఎంపీటీసీ మిరియాల వెంకటేశ్వర్లు, వైసీపీ సీనియర్ నాయకులు రాయ చంద్రశేఖర్ రెడ్డి, గలబా సత్యనారాయణ, కాళహస్తి ఆదామ్, మర్రి శ్రీలక్ష్మి సహా 200 మంది వైసీపీ నేతలు, కార్యకర్తలు శనివారం మంగళగిరి లోని పార్టీ జాతీయ కార్యాలయంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. అచ్చెన్నాయుడు వైసీపీ నేతలకు టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన అనంతరం మైనారిటీ నాయకులు.. అచ్చెన్నాయుడిని సత్కరించారు.

#### కదులుతున్న వైసీపీ పునాదులు

పార్టీలో చేరిన వైసీపీ నాయకులు మాట్లాడుతూ...తెలుగుదేశం-జనసేన కలయికతో రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ పునాదులు కదులుతున్నాయన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రానికి, ప్రజలకు మంచి భవిష్యత్ ఉంటుందని, ఆయన నాయకత్వం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో సత్తెనపల్లి నియోజకవర్గంలో టీడీపీ జెండా ఎగరడానికి శక్తివంచన లేకుండా పనిచేస్తామని, కన్నా లక్ష్మీనారాయణను భారీ మెజారిటీతో గెలిపిస్తామని చెప్పారు.

















## టీడీపీ జైత్రయాత్రకు..

# అదే తొలి అడుగు..!

## “యువగళం” పాదయాత్రకు ఏడాది

**యువనేత లోకేష్‌కు అభినందన వెల్లువ - పెద్దఎత్తున విజయోత్సవ సభల నిర్వహణ**











[illegible]

[illegible]



### తిరుమలలో మొక్కు తీర్చుకుని..

[illegible]

[illegible]

[illegible]

[illegible]

# గత ఐదేళ్ల చంద్రబాబు పాలనలో పారిశ్రామిక విప్లవం!

ఆంధ్రప్రదేశ్ అంటే భారతదేశం లో దక్షిణాది లో ఒక భాగం మాత్రమే అని ప్రచారంలో ఉండేది. కానీ ఆంధ్రప్రదేశ్ అనే రాష్ట్రం 900 కిలోమీటర్ల పొడవైన కోస్తా తీరం కలిగి ఉన్నదని... [illegible]

**పారిశ్రామిక విప్లవం తేవడం వెనుక చంద్రబాబు కఠోర శ్రమ..**

[illegible]

**దావోస్ సదస్సులకు గడ్డ కట్టే చలిలో కూడా వెళ్ళి దేశాధి నేతలను కలిసి పెట్టుబడులు ఆకర్షణ..**

పారిశ్రామిక రంగంలో విదేశీ పెట్టుబడులు ఆకర్షించడం కోసం 2014 నుండి 26 విదేశీ పర్యటనలు నిర్వహించి 50 దేశాల ప్రతినిధులతో,409 సమావేశాల్లో పాల్గొన్నారు... [illegible]

**పరస్పర ప్రయోజనం ఉంటేనే నమ్మకమే ఒప్పందాలు..**

[illegible]

**చంద్రబాబు బ్రాండ్ తోనే పెట్టుబడులు బారులు తీరాయి..**

[illegible]

రాష్ట్రంలో గత నాలుగేళ్లలో రూ 17 లక్షల కోట్ల పెట్టుబడులు పొరుగు రాష్ట్రాలకు తరలిపోయినట్లు సమాచారం... [illegible]

## నిరుద్యోగుల్ని మోసం చేయడానికే డీఎస్సీ ప్రకటన

- జగన్‌ను నమ్మేందుకు యువత సిద్ధంగా లేరు
- మీడియా సమావేశంలో మండిపడ్డ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ



**గుంటూరు (చైతన్యరథం):** [illegible]

[illegible] 2014 నుంచి 2019 మధ్యకాలంలో 4 డీఎస్సీలు నిర్వహించామని... 50,667 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉంటే... [illegible]

## గిరిజనుల అభివృద్ధి తెలుగుదేశంతోనే సాధ్యం

**అమరావతి (చైతన్యరథం):** గిరిజనుల అభివృద్ధి తెలుగుదేశంపార్టీతోనే సాధ్యమవుతుందని టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం.ధారు నాయక్ వ్యాఖ్యానించారు. [illegible]



# యువగళం పాదయాత్ర ఒక చరిత్ర !

- ప్రజా దీవెనలతో విజయవంతంగా ముందుకు సాగిన లోకేష్
- శ్రీవారికి మొక్కులు చెల్లించిన తెలుగుయువత



**తిరుపతి (చైతన్యరథం):** యువగళం పాదయాత్ర ఒక చరిత్ర సృష్టించిందని, ప్రజా దీవెనలతో నారాలోకేష్ విజయవంతంగా యాత్ర పూర్తి చేయడం సంతోషంగా ఉందని తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవినాయుడు వ్యాఖ్యానించారు. యువగళం పాదయాత్ర ప్రారంభించి శనివారంతో ఏడాది పూర్తి అయిన సందర్భంగా తిరుపతిలో తెలుగుయువత నేతలు శ్రీవారి ఆలయంలో కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. యువగళం పాదయాత్ర సరిగ్గా ఏడాది క్రితం మొదలై 206 రోజులు పాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో పర్యటించి ప్రజా సమస్యలపై లోకేష్ సమరభేరి మ్రోగించారని టీడీపీ వాలంటీర్ల కో ఆర్డినేటర్‌గా వ్యవహరించిన రవినాయుడు తెలిపారు. శనివారం శ్రీవారి ఆలయం ఎదుట 206 కొబ్బరి కాయలు కొట్టి స్వామివారికి మొక్కులు చెల్లించుకోవడం ఆనందంగా ఉందన్నారు. యువగళం పాదయాత్ర ఒక ప్రభంజనమని, స్వామివారి ఆశీర్వాదం, ప్రజల దీవెనలతోనే పాదయాత్ర విజయవంతం అయిందని... జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనతో విసిగిపోయిన ప్రజల కన్నీరు తుడుస్తూ... యువతకు భరోసా కల్పిస్తూ పాదయాత్ర ముందుకు సాగిందన్నారు. లోకేష్ చేపట్టిన పాదయాత్రను ఎలాగైనా అడ్డుకోవాలని అధికారపార్టీ అనేక కుట్రలకు పాల్పడిందని, అయినా మొక్కవోని దీక్షతో లోకేష్ యువగం పాదయాత్రను విజయవంతంగా పూర్తి చేశారని అన్నారు. పోలీసుల్ని అడ్డుపెట్టుకుని లోకేష్‌పై అనేక కేసులు నమోదు చేయడంతో పాటు... ఆయన వెంట నడిచే తమపై కూడా కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేశారని రవినాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీవారి అశీస్సులతో లోకేష్ చేపట్టిన యాత్ర కనివిని ఎరుగని రీతిలో విజయవంతమైందని, 206 రోజుల్లో 3,132 కిలోమీటర్లు నడవడం అనితర సాధ్యమన్నారు. లోకేష్ పాదయాత్రతో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి అంతిమ గడియలు మొదలయ్యాయని, రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం తథ్యమన్నారు. పాదయాత్రలో లోకేష్ ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటారని వచ్చే ఎన్నికల్లో టీడీపీ- జనసేనా కూటమి విజయం సాధించాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు అక్షింతల కృష్ణ యాదవ్, నియోజకవర్గం అధ్యక్షులు కరణం సందీప్, శ్రీనివాస్ యాదవ్, దిలీప్ రాయల్, శ్రీరామ్ బాబి, రాఘవ,గోపి, జయ కృష్ణ, వంశీ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## చరితారెడ్డి ఆధ్వర్యంలో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం

**పాణ్యం (చైతన్యరథం):** కల్లూరు మండలం పెద్దటేకూరు గ్రామం ఎస్సీ కాలనీ, దొడ్డి పాడు గ్రామాలలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించి గ్రామాలలో ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను పాణ్యం మాజీ ఎమ్మెల్యే టీడీపీ ఇంచార్జి గౌరు చరిత రెడ్డి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్దటెకురు గ్రామ ముఖ్య నాయకులు యగంట య్య, మనోహర్, పుల్లయ్య, సర్పంచ్ పద్మావతమ్మ,చాకలి వెంక టేశ్వర్లు,సాయి తరుణ్ రెడ్డి, వెంకటప్ప, మోహన్, కే రామక్రిష్ణ, దొడ్డిపాడు గ్రామం ముఖ్య నాయకులు ,మండల అధ్యక్షుడు డి రామాంజనేయులు, మాజీ ఎంపీపీ వాకటి మాధవి, మాదేష్, మండల నాయకులు ఉలిందకొండ ఇవి రమణ, పాణ్యం తెలుగు యువత అధ్యక్షుడు జవ్వాజి గంగాధర్ గౌడ్,టీడీపీ,జనసెన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉంది

- నియోజకవర్గ ఇంచార్జి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి
- నేరడుచర్ల గ్రామానికి చెందిన 20 కుటుంబాలు టీడీపీలోకి చేరిక



**డోన్ (చైతన్యరథం):** రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ బాగా కష్టపడి చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని నియోజకవర్గ ఇంచార్జి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి ప్రజలకు, కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ప్యాపిలి మండలం, నేరడుచర్ల గ్రామానికి చెందిన 20వైసిపి కుటుంబాలు టిడిపిలోకి డోన్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి సమక్షంలో డోన్ పట్టణంలో టీడీపీ కార్యాలయం నందు చేరారు. ఈ సందర్భంగా ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మాట్లాడుతూ...వైసీపీ పాలనతో విసుగు చెంది , అభివృద్ధి టీడీపీతోనే సాధ్యంమని టీడీపీలోకి పెద్ద ఎత్తున చేరికలు జరుగుతున్నాయని, ఈ వైసీపీ పాలనలో నేడు ఆంధ్రరాష్ట్రంలో అప్పు పెట్టకపోతే జీతాలు కూడా ఇవ్వలేని రాష్ట్రంగా జగన్ రెడ్డి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రాన్ని మార్చిందని, రాష్ట్ర ప్రజల పరిస్థితి పన్నుల భారంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని... కాబట్టి ప్రతి ఒక్కరూ కష్టపడి డోన్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని గెలిపించుకుందాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్యాపిలి మండలం టీడీపీ అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య, ప్యాపిలి మండలం టీడీపీ ప్రధాన కార్యదర్శి సుదర్శన్, లాల్ రెడ్డి, మహేశ్వరెడ్డి

**వైసీపీ నుండి టిడిపిలోకి చేరిన వారు:**

రాచర్ల మాధవరెడ్డి, గాజుల మల్లేష్ రెడ్డి, బిజ్జల సుధాకర్ రెడ్డి, వడ్డే వెంకటస్వామి , వడ్డే బాలు, వడ్డే గోపాల్, తాతయ్య, వడ్డే కంబగిరి , ఉరెకెళి రాజు, బోయ పెద్ద రాముడు, రాజు, హుస్సేన్, రాజు, మేకల సిద్దార్థ్, వెముల కంబగిరి రాముడు తదితరులు వైసిపి నుండి టీడీపీలోకి చేరారు.

## పత్తికొండలో జరిగే 'రా కదలిరా' సభను విజయవంతం చేయాలని పిలుపు

- నియోజకవర్గ ఇంచార్జి పాలకుర్తి తిక్కారెడ్డి



**మంత్రాలయం (చైతన్యరథం):** కర్నూలు జిల్లా పత్తికొండలో జరిగే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు 'రా కదిలిరా' విజయవంతం చేయాలని మంత్రాలయం నియోజకవర్గం ఇంచార్జి పాలకుర్తి తిక్కారెడ్డి పిలుపునిచ్చారు.

పెద్ద కడబురు మండలంలో మంత్రాలయం ఇంచార్జి తిక్కారెడ్డితో కలిసి ,మంత్రాలయం నియోజకవర్గంలో అన్నీ మండలాలు కౌతలం, కోసిగి,పెద్దకడుబురు మండలాల నుంచి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున నారాచంద్రబాబు నాయుడు బహిరంగసభలో పాల్గొని జయప్రదం చేయాలనీ, సలహాలు సూచనలు ఇస్తున్న మంత్రాలయం నియోజకవర్గ పరశీలకులు మడకశిర నియోజకవర్గ ఇన్చార్జి గుండుమల తిప్పేస్వామి ,పెద్ద కడుబురు మండల కన్వీనర్ బి.ఈరప్ప, క్లస్టర్ యూనిట్, బూత్ ఇన్చార్జులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పులివెందులలో బీటెక్ రవికి వెల్లువెత్తుతున్న ప్రజాభిమానం

- సూపర్ సిక్స్ పథకాలపై ఇంటింటి ప్రచారం



**పులివెందుల (చైతన్యరథం):** టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ బీటెక్ రవి వ్యాఖ్యానించారు. శనివారం పులివెందుల మున్సిపాలిటీలోని నగరిగుట్టలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా బీటెక్ రవితో అడుగేద్దాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీటెక్ రవితో పాటు ఆయన సతీమణి లతరెడ్డి సైతం పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. టీడీపీ మినీ మ్యానిఫెస్టోలో పేర్కొన్న సూపర్ సిక్స్ పథకాల గురించి స్థానిక ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధిని, ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. సీఎం జగన్ అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రతిపక్ష పార్టీ నేతలపై కేసులు నమోదు చేయించడం, దాడులు చేయించడమే పనిగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీటెక్ రవి కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### గొట్టుముక్కల సారధ్యంలో టెక్కలి నుంచి కుప్పం వరకు

## సాగుతున్న కార్మిక చైతన్య బస్సు యాత్ర

- పాల్గొన్న డా.హెలెన్, హేమలత



**సత్యవేడు (చైతన్యరథం) :** పిచ్చటూరు మండలంలో పిచ్చటూరు టౌన్ లో టి ఎన్ టి యు సి సంబంధించినా బస్సు యాత్ర కార్యక్రమం టి ఎన్ టి యు సి రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజు సారధ్యంలో టెక్కలి నుంచి కుప్పం వరకు సాగుతున్న కార్మిక చైతన్య బస్సు యాత్రలో సత్యవేడు నియోజకవర్గం ఇంచార్జి, ఎమ్మెల్యే అభ్యర్థి డా.హెలెన్, మాజీ ఎమ్మెల్యే హేమలత పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ముఖ్యఅతిథిగా టి ఎన్ టి యు సి రాష్ట్ర అధ్యక్షులు రఘురామరాజు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం నియోజకవర్గంలోని మండల పార్టీ అధ్యక్షులు,క్లస్టర్ ఇంచార్జి రాష్ట్ర కమిటీ సభ్యులు, పార్లమెంట్ కమిటీ సభ్యులు,అసెంబ్లీ కమిటీ సభ్యులు,సీనియర్ నాయకులు, కార్యదర్శులు,మహిళా కమిటీ అధ్యక్షులు,మహిళలు,అన్ని అనుబంధ కమిటీ సభ్యులు, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిటీ ఇన్చార్జిలు,బూత్ కమిటీ సభ్యులు, ఐటిడిపి కోఆర్డినేటర్లు,సోషల్ మీడియా కోఆర్డినేటర్,జనసేన మండల పార్టీ అధ్యక్షులు , కార్యకర్తలు మీడియా మిత్రులు కుటుంబ సాధికార సారధులు అందరూ పాల్గొని విజయవంతం చేశారు.



ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నీలకంటేశ్వర స్వామి జాతర సందర్భంగా దేవాలయం ఈ రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని ప్రత్యేక పూజలు జరిపించిన సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షులు పెనుకొండ నియోజకవర్గం అభ్యర్థి బికె. పార్థసారథి, ఎమ్మిగనూరు నియోజకవర్గం ఇంచార్జ్ జయనాగేశ్వర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు.



కడప నగరంలోని 26వ డివిజన్‌లో మసాపేట సర్కిల్ నుండి"బాబు షురిటి భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను నియోజకవర్గ ఇంచార్జి ఆర్ మాధవి రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో కడప ఇంచార్జీ సుంకర శ్రీనివాస్ , జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర భవిష్యత్, జగన్‌ను సాగనంపే బాధ్యత
# యువత చేతుల్లోనే ..

## మాజీమంత్రి ప్రత్తిపాటిని కలిసిన బెంగళూరు టీడీపీ ఫోరం ప్రతినిధులు



చిలకలూరిపేట (చైతన్యరథం): [illegible]

## రా.. కదలిరా... బహిరంగ సభను విజయవంతం చేద్దాం..!

- శ్రేణులకు పిలుపునిచ్చిన గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ మొహమ్మద్ నసీర్



గుంటూరు (చైతన్యరథం): [illegible]

## “యువగళం” పాదయాత్ర ఒక దిక్సూచిగా సాగింది

- ప్రజలంతా బ్రహ్మరథం పట్టారు
- భవిష్యత్తు నాయకుడు నారా లోకేష్: ఆదిరెడ్డి శ్రీనివాస్
- నగరంలో యువగళం 365 రోజుల వేడుకలు
- లోకేష్ ఆరోగ్యం కోసం 108 కొబ్బరికాయలు కొట్టిన టీడీపీ నేతలు
- దివ్యాంగులకు ట్రైసైకిళ్లు పంపిణీ



రాజమహేంద్రవరం (చైతన్యరథం): [illegible]

## రా..కదలిరా..సభను విజయవంతం చేద్దాం !

- జిల్లా చరిత్రలో మైలురాయిగా నిలిచిపోయేలా సభ



మంగళగిరి (చైతన్యరథం): [illegible]

## రాష్ట్ర భవిష్యత్తు బాగుపడాలంటే బాబు రావాల్సిందే !

- వ్యవస్థల్ని విధ్వంసం చేయడం తప్ప జగన్ రెడ్డి సాధించిందేంటి?
- ప్రజాస్వామ్య గొంతు నొక్కుతున్న జగన్ రెడ్డిని బటన్ నొక్కి తరిమేద్దాం..
- అభివృద్ధి బాంధవుడు చంద్రబాబును గెలిపించుకుందామన్న వర్ల కుమార్ రాజా



పామర్రు (చైతన్యరథం): [illegible]

# తిరిగి ఎన్డీయేలోకి నితీష్ కుమార్

కాంగ్రెస్‌పై పెరిగిన అపనమ్మకం
ఆర్జేడీతోనూ లేని సఖ్యత

[illegible]

'ఇండియా కూటమి'తో పొసగకపోవడం

[illegible]



[illegible]

## ఆప్ ఎమ్మెల్యేల కొనుగోలుకు బిజెపి కుట్ర

- ఒక్కొక్కరికి రూ.25 కోట్లు ఆఫర్
- కేజ్రీవాల్ సంచలన ఆరోపణ



[illegible]

## జార్ఖండ్ సిఎంకు మరోసారి ఈడీ నోటీసులు



[illegible]

## బైఠాయించిన గవర్నర్..

- ఎస్ఎఫ్ఐ నిరసనపై ఆగ్రహం



[illegible]

## జాతిపితను అవమానిస్తారా?

- తమిళనాడు గవర్నర్‌పై కనిమొళి ఫైర్



[illegible]

### సంగీత ఉత్సవం

- అయోధ్యలో 45 రోజుల పాటు రాగ సేవ



[illegible]


TDP
బటన్ రెడ్డికి
గుడ్ బై చెబుదాం
వ్యవస్థల్ని విధ్వంసం చేయడం తప్ప
జగన్ రెడ్డి సాధించింది శూన్యం
ప్రజాస్వామ్య గొంతు నొక్కుతున్న
జగన్ రెడ్డిని బటన్ నొక్కి తరిమేద్దాం
రా... కదలి రా!